# సంపాదకీయం

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక

## అద్దదీ పవన్ 'పవర్' అంటే..!

కూటమిలో మిత్రపక్షంగా ఉన్నప్పటికి అధికార పక్షమనే మర్రిచెట్టు నీడలో విశ్రాంతి తీసుకోవటమే తప్పించి.. తమ సత్తా చాటుకునే రాజకీయ మిత్రపక్షాలు తక్కువగా కనిపిస్తాయి. అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఏపీ రాజకీయ ముఖచిత్రాన్నే తీసుకుంటే.. ఎన్డీయే కూటమి సర్కారులో పవన్ కున్న సీట్లు 21 మాత్రమే. టీడీపీకి ఉన్న సీట్లు 135. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలుఉన్నారు. తెలుగుదేశానికి ఉన్న 135 సీట్ల బలంలో కేవలం 17 శాతం సీట్లు మాత్రమే జనసేనకు ఉన్నాయి. ఒక ప్రభుత్వంలో ఈ స్థాయిలో బలం ఉన్న పార్టీకి ఉండే ప్రాధాన్యత నామ మాత్రంగా ఉంటుంది. కానీ.. పవన్ ప్రత్యేకత వేరు. దీనికి చంద్రబాబు నాయుడ్ని కూడా అభినందించాల్సిందే. తన పరిమితుల గురించి ఆయన తెలుసుకోవటంతో పాటు.. తనకు భారీ ఎదురుదెబ్బ తగిలిన వేళలో మిత్రుడి హోదాలో తనకు అండగా నిలిచిన పవన్ విషయంలో ఆయన ప్రత్యేకమైన అభిమానాన్ని ప్రదర్శించటం కనిపిస్తుంది. అదే టైంలో పవన్ ప్రస్తావన ఇక్కడ తీసుకురావాల్సిందే. సాధారణంగా ఏ రాజకీయ అధినేత అయినా సరే.. తాము అధికారపక్షంలో భాగస్వామ్యంగా ఉంటే.. వారి డిమాండ్లు.. వారి కోరికలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో పవన్ మాత్రం భిన్నమైన ధోరణిని ప్రదర్శిస్తున్నారు. తన వైపు నుంచి ఎలాంటి ఆబ్లిగేషన్లు రాకుండా చూసుకుంటున్నారు. తలనొప్పుల్ని తీసుకురాకుండా జాగ్రత్తలు తీసుకోవటంతో పాటు.. తన పరిధిని మీరకుండా వ్యవహరిస్తున్న వైనం చంద్రబాబుకు సైతం ఆశ్చర్యాన్నికలిగించేదే. ఎందుకుంటే... ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎంతోమంది మిత్రుల్ని చూశారు. ఎంతోమంది రాజకీయ పార్టీ అధినేతలతో కలిసి పని చేశారు. మిగిలిన వారి తీరుకు పవన్ భిన్నంగా ఉండటం.. తన వ్యక్తిగత ప్రయోజనాలు.. పార్టీ ప్రయోజనాల పేరుతో ఇబ్బంది పెట్టే ధోరణికి దూరంగా ఉండటం పవన్ ప్రత్యేకతగా చెప్పాలి. అదే సమయంలో.. సమయం వచ్చినప్పుడు తన స్థాయిని విస్తరించుకుంటూ పోయే తీరును పవన్ ప్రదర్శించటం కనిపిస్తుంది. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో సీరియస్ గా ఉన్న పవన్ కల్యాణ్.. టీటీడీ ఈవో శ్యామలరావును పిలిపించుకోవటం.. లడ్డూ ఎపిసోడ్ గురించి వివరాల్ని ఆరా తీయటం చూసినప్పుడు.. అవసరం రావాలే కానీ తన పవర్ ను చూపించే విషయంలో పవన్ అస్సలు తగ్గరన్న విషయాన్ని తన చేతలతో చేసి చూపిస్తున్నారన్న మాట వినిపిస్తోంది. సాధారణంగా ఇంతటి సంచలన విషయాలపై ముఖ్యమంత్రి రివ్యూ చేస్తారు. సీఎం సమీక్షించిన తర్వాత డిప్యూటీ సీఎం పెద్దగా చేసేదేమీ లేదు. కానీ.. తాజా ఎపిసోడ్ లో పవన్ మాత్రం భిన్నంగా వ్యవహరించారు. లడ్డూ కల్తీ విషయంలో తానెంత సీరియస్ గా ఉన్నానన్న విషయాన్ని చెప్పటమే కాదు.. భక్తుల మనోభావాల విషయంలో రాజీ అన్నది లేదన్న విషయాన్ని స్పష్టం చేయటం చూస్తే.. అవసరమైన వేళ పవర్ చూపించే విషయంలో బాబును దాటేస్తానన్న సంకేతాల్ని ఇచ్చారని చెప్పాలి.

## కుర్సేంగ మోతిరాం పై చర్యలు తీసుకోవాలని తిర్యాణి మండల ఉపాధ్యాయుల డిమాండ్



**తిర్యాణి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం):** తిర్యాణి మండలంలో ఈనెల 18వ తేదీన జిల్లా ఎస్పీ ఆదివాసులతో నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా జిల్లా మేడి అయిన కుర్సేంగ మోతిరాం (రిటైర్డ్ టీచర్) ఉద్యోగ ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అతనిపై చర్యలు చేపట్టాలని తిర్యాణి మండల ఉపాధ్యాయులు తిర్యాణి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం కొమరం భీమ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిర్యాణి మండలంలో ఈనెల 18న గిరిజనులతో పోలీసులు చేపట్టిన సమీక్ష సమావేశంలో మండలంలోని ఉపాధ్యాయులు ఎవరు కూడా పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు విద్యను బోధించడం లేదంటూ ఉపాధ్యాయులపై జిల్లా మేడి మోతిరాం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. గతంలో తను ఉద్యోగం నిర్వహించేటప్పుడు గొప్ప ఘన కార్యాలు నిర్వహించారని ఎద్దేవా చేశారు. మోతిరాం ఉపాధ్యాయుడిగా సర్వీసులో ఉన్నప్పుడు ఏనాడు సక్రమంగా వీధిలకు హాజరై విద్యార్థులకు పాఠాలు బోధించాడని ప్రశ్నించారు.? నేటి వరకు కొమురం భీం జిల్లా రాయి సెంటర్ సరిమేడి ఎన్నికలు నిర్వహించకుండా తనకు తానే జిల్లా మేడిని అంటూ కుర్సేంగ మోతిరాం ప్రకటించుకున్నారని పేర్కొన్నారు. తద్వారా జిల్లా అధికారులను తప్పుదోవబట్టిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయానికి సంబంధించి రాయి సెంటర్ తో పాటు, తుడుం దెబ్బ, గిరిజన సంఘాలకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులకు మోతిరం బే షరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు కోట్నక ప్రవీణ్, ఉపాధ్యాయులు గేడం జనార్ధన్, గోపాల్ కృష్ణ, యశ్వంత్ రావ్, యాదవ్ రావు, భగవంతరావు, రత్నమాల, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు పకడ్బందీ చర్యలు..

### ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేష్



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 23( ప్రభాత సమాచారం)** గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కో గ్రామపంచాయతీకి ఒక్కో గ్రామ మంచినీటి సహాయకుడిని నియమించడం జరిగిందని అందులో భాగంగా మొదటి దశలో జిల్లాలోని పలు మండలాలలో శిక్షణా తరగతులను సోమవారం నుండి గురువారం వరకు నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేష్ వెల్లడించారు. సోమవారం రోజు ఆయన బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బెల్లంపల్లి మండలం తోపాటు తాండూరు మండలానికి సంబంధించిన గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులను లాంఛనంగా ప్రారంభించారు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో స్వచ్ఛమైన నీటిని అందించే చర్యలో భాగంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సోమవారం నాడు గ్రామంలోని నీటి పంపుల మరమ్మతులపై శిక్షణను మొదటి రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. గ్రామంలో మంచినీటి పైప్ లైన్ లో నిర్వహణతో పాటు నీటి ట్యాంకులను శుభ్రం చేయడం, లీకేజీలను అరికట్టడం, వాటర్ నీటి నాణ్యత పరీక్షలను చేపట్టడం, క్లోరినేషన్ ప్రక్రియను చేపట్టడం వంటి అంశాలపై నాలుగు రోజులపాటు అవగాహన శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహించే అంశాలలో భాగంగా పర్యవేక్షణ అనేది గ్రామపంచాయతీ సెక్రటరీ తో పాటు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ అధికారి పర్యవేక్షణలో సంబంధిత పనులు నిర్వహించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ సెక్రటరీ తో పాటు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ అధికారి పర్యవేక్షణలో సంబంధిత పనులు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంపీడీవో అధికారి తో పాటు ఎంపీ ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పర్యవేక్షణలో ఉంటాయన్నారు. తాండూరు మరియు బెల్లంపల్లి మండలాలకు మొదటి దశలో 37 మంది గ్రామ నీటి సహాయకుల నియామక ప్రక్రియ పూర్తికాగా శిక్షణ తరగతులలో హాజరయ్యారని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ తో పాటు ఎంపీ ఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ బెల్లంపల్లి శ్రీనాథ్, భీమిని మండల ఏఈ పోషన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో "లేబర్ కోడ్" పత్రాల దగ్ధ



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 23( ప్రభాత సమాచారం)** :కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా, 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ ,లు గా కుదించి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా, దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు బెల్లంపల్లిలోని కాంటాక్ట్ చౌరస్తా (అంబేద్కర్ చౌక్) వద్ద లేబర్ కోడ్ పత్రాలను సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాకు లను, బేషరతుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ లేబర్ కోడ్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ. దేశంలోని జాతీయ పరిశ్రమలు నవరత్న ,మినీ రత్న, పేరుగాంచిన ప్రజల ప్రయోజనం జాతి ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన పరిశ్రమలను ప్రైవేటీకరించడానికి కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న చట్టాల అడ్డు తొలగించుకోవడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కుదించి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా, కార్మిక వర్గాన్ని ఆదానీ అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థల కాళ్ళ కింద బానిసలుగా చేయడానికి నాలుగు కోడ్లుగా కుదించింది. ఉద్యోగ భద్రత,సమ్మె హక్కు, లాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా హరించి వేయడం ద్వారా తన ప్రైవేటీకరణ విధానాలు అమలు జరుప పూనుకు న్నది కార్మిక వర్గాన్ని తమ ఇష్టం ఉన్నన్ని రోజులు పని చేయించుకొని తమకు అవసరం లేదని గెంటివేసే అటువంటి నల్ల చట్టాలను పొందుపరిచింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అచ్చేదిన్ సబ్కా సాత్ ,సబ్క వికాస్, లాంటి దేశభక్తి మాటలు వల్లివేస్తూ ఆచరణలో మాత్రం కార్పొరేట్లకు సేవ చేస్తున్నది. దేశవ్యాప్తంగా అనేకసార్లు సమ్మెలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వెనక్కు తగ్గినట్టు నటిస్తూ లేబర్ కోడ్ ల అమలు ను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు జరుపుటకు పూనుకున్నది, సమైక్య విధానానికి తూట్లు పొడుస్తూ రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చేస్తూ తన నిరంకుశ చట్టాలు లేబర్ కోఢ్,లు ప్రైవేటీకరణ విధానాలను అమలు జరిపేలా ఒత్తిడి చేస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల విచ్చిన్నానికి పాల్పడుతున్నది. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నవి. అయినప్పటికీ నిసిగ్గుగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాల అమలుకు పూనుకోవడం దుర్మార్గమైనటు వంటి చర్య ఈ కార్మిక వ్యతిరేక విధానాలను భారత కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ ఈరోజు నాలుగు లేబర్ కోఢ్ లు,బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకర ణ,లకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలకు(బ్లాక్)డే గా కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు బెల్లంపల్లి కాంటా చౌరస్తా (అంబేద్కర్ చౌరస్తా) వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాలుగు లేబర్ కోడ్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు, రాష్ట్ర సహాయ కార్యదర్శి చాంద్ పాషా, హెచ్ ఎమ్ ఎస్ నాయకులు . గౌస్, టీఏస్ యు ఎస్, రాష్ట్ర నాయకులు నీరటి రాజన్న, ఎస్ జీ కే స్ కన్వీనర్ మహేందర్, ఏరియా నాయకులు. శంకర్,టి ఎన్ టీ యు ఎస్ రాష్ట్ర నాయకులు టి. మని రామ్ సింగ్, , రీజియన్ నాయకులు, పోచ మల్లు, , నాయకులు, గోకర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం - ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాస్ గౌడ్



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** స్వచ్ఛతా- హీ- సేవా కార్యక్రమంలో భాగంగా కాగజ్ నగర్ ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్దార్ భస్తీలోని యువతీ, యువకులకు, మహిళలకు స్వచ్ఛతపై సీఐ అవగాహన కల్పించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎన్నో రోగాలను దూరం పెట్టవచ్చని, ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. ఆర్పీఎఫ్ ఎస్ఐ ప్రాచీ దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తోంది

### జైనూర్ బాధితురాలిని మంత్రి సీతక్క ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**హైదరాబాద్ సెప్టెంబర్ 23(ప్రభాత సమాచారం):** హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జైనూర్ బాధితురాలిని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ, మంత్రి సీతక్క ,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి మహిళ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచనలు



చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జైనూర్ బాధితురాలికి మెరుగైన వైద్యం అందజేస్తుందన్నారు. త్వరలో ప్లాస్టిక్ సర్జరీ చేయిస్తామని తెలిపారు. బాధితురాలికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి,న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఘటనకు కారకుడైన వాడిని జైలుకు పంపామని అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జైనూర్ ఘటనపై పూర్తి అంశాలను సీఎం కు వివరించిన మంత్రి సీతక్క ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**హైదరాబాద్ సెప్టెంబర్ 23(ప్రభాత సమాచారం)** ఇటీవల జైనూర్ లో జరిగిన ఘటనపై 2 రోజుల పాటు ఉట్నూర్ లోని కుమ్రం భీమ్ కాంప్లెక్స్ లో రాయిసెంటర్ సార్మేడీలు,రాజ్ గోండు సేవా సమితి సభ్యులు,అన్ని ఆదివాసీ, కుల సంఘాల నాయకులతో సుధీర్ఘంగా చర్చించిన,వారు చెప్పిన అంశాలను,కారణాలను, జరిగిన పరిణామాలపై,ఆదివాసీల అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలపై నివేదికను మంత్రిసీతక్క,ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వారం రోజుల లోగా రాయి సెంటర్ పెద్దలలో, జాతి ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు.వారి వెంట ప్రధాన కార్యదర్శి సతు మల్లేష్ తదితులున్నారు..

## మాజీ ఎంపీటీసీ ఆవాల మనెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేపాడి కౌశిక్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు



**వీణవంక సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** వీణవంక మండలంలోని కొండపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఆవాల మన్నెమ్మ శనివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు. మాజీ కార్పొరేషన్ చైర్మన్లు. గెల్లు శ్రీనివాస్ యాదవ్. బండ శ్రీనివాస్ లు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు. పోడేటి రామస్వామి. ఆవాల హరిబాబు. ఆవాల గిరిబాబు. రంజిత్. టంగుటూరి రాజకుమార్. జెకె. అఖిల్. జానీ. తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

